

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,21 నవంబర్ 2025

8 పేజీలు


# ఎన్టీఆర్ వైద్యసేవలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, చిన్న ఫిర్యాదు వచ్చినా చర్యలు





## – జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరిక

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం "యన్టీఆర్ వైద్య సేవలు–జిల్లా క్రమశిక్షణా కమిటీ" సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికార్లు, ప్రభుత్వ, ప్రవేటు వైద్యులుతో జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వ, ప్రవేటు హాస్పిటల్స్ పై వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ సమీక్షించారు. ఐవిఆర్ యస్ కాల్స్ ద్వారా 96, గుర్తించబడిన కేసులు 22, ఇందుకు సంబంధించిన 18, హాస్పిటల్స్ వారీగా వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవను సక్రమంగా అమలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారు ఆపద, అత్యవసర సమయంలో వైద్యం పొందేందుకు డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవ ఆశ్రయిస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవలుపైరాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మన ఏలూరు జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందించటలో ముందు ఉన్నామని

– తరువాయి 2లో..

# 24న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏలూరు జిల్లాకు రాక



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 24 వ తేదీ సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏలూరు జిల్లాలో పర్యటించను న్నట్టు సమాచారం. జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం ఐ.యస్ జగన్నాధపురంలో కొలువైయున్న స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని పూజా కార్య క్రమంలో పాల్గొంటారు. ముందుగా కొయ్యలగూడెం మండలం రాజవరం పెద్ద చెరువు సమీపంలో ఉన్న దేవుడు మాన్యం నందు హెలిప్యాడ్‌లో వచ్చి అక్కడినుంచి సుమారు రెండు కిలోమీటర్లు కారులో ప్రయాణించి స్వామివారిని దర్శించుకుంటారని, డిప్యూటీ సీఎంతో పాటు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొంటారని సమాచారం. పవన్‌కళ్యాణ్ పర్యటన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కావాల్సి ఉంది.

# దేశ ఆర్థిక వ్యవస్థకు ఉక్కు వెన్నెముక

## – భువనేశ్వర్ చింతన్ శిబిర్‌లో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



**భువనేశ్వర్ / భీమవరం,మేజర్ న్యూస్ :** 'వికసిత భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉక్కు పరిశ్రమ వెన్నెముకగా నిలుస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భువనేశ్వర్‌లో జరుగుతున్న రెండు రోజులచింతన్‌శిబిర్‌లో గురువారం కేంద్రమంత్రి కుమార స్వామితో కలసి ఆయన పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ దేశ ప్రగతిలో ఉక్కు పరిశ్రమ కీలక పాత్రను పోషిస్తుందని, ప్రతి టన్ను ఉక్కుఉత్పత్తి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక వృద్ధికి నేరుగా దోహదపడుతుందని శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో రెండవఅతిపెద్ద ముడిఉక్కు

– తరువాయి 2లో..





# లక్ష్యాల మేరకు బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాలు అందజేయాలి

## గృహ, వ్యవసాయ, విద్య రుణాలు మంజూరుపై ప్రత్యేక దృష్టి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం అండ్ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం (బ్యాంకర్ల సమావేశం) గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిసిఆర్‌సికార్డులమంజూరు,పశు కిసాన్,ఎస్‌హెచ్‌జి, ఎంసిపి,పిఎం స్వనిధి, పిఎంఈజిపి, వీవర్స్ ముద్ర యోజన,పీఎం విశ్వకర్మ, సూర్యాఘర్,విద్యా రుణాలు,తదితర అంశాల ప్రగతిపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించడంలో చిన్న బ్యాంకుల కన్నా పెద్ద బ్యాంకులు వెనుకబడి ఉన్నాయన్నారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం సాధించడం పై రీజినల్ మేనేజర్ శ్రీదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వీవర్స్ ముద్రా రుణాలు మంజూరులో బ్యాంకర్లు శ్రద్ధ చూపాలన్నారు. డ్వాక్రా రుణాలు జాప్యం లేకుండా మంజూరు చేయాలన్నారు. పిఎంఈ జిపి, పిఎం ఎఫ్‌ఎంఈ రుణాల మంజూరులో దరఖాస్తులు వచ్చిన వెంటనే మంజూరు చేసి యూనిట్ల స్థాపనకు సహకరించాలని కోరారు. విశ్వకర్మ పథకం కింద రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. పియం సూర్యఘర్ రుణాలు మంజూరులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బ్యాంకర్లను ఆదేశించారు. శాసనసభ్యులు రాష్ట్ర పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు రుణాలు మంజూరులో బ్యాంకులు శ్రద్ధ చూపడంలేదన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు విద్య రుణాలు అందజేస్తే వారు గొప్ప వ్యక్తులుగా తయారవుతారన్నారు

– తరువాయి 2లో..

# బంగారం దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

## – 48 గంటల్లోనే నిందితుల అరెస్టు : రూ.15 లక్షల విలువైన నగలు స్వాధీనం



**భీమవరం, మేజర్‌న్యూస్ :** భీమవరం కొత్త బస్టాండ్‌లో జరిగిన బంగారం దొంగతనాన్ని వన్‌టౌన్ పోలీసులు కేవలం 48 గంటల్లో ఛేదించి, దొంగిలించిన బంగారాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి మొత్తం 135 గ్రాముల బంగారం విలువరూ.15లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి విలేకరులకు ఈ ఘటన వివరాలు వెల్లడించారు. భీమవరం టిడ్కో కాలనీకి చెందిన కణితి ఆంజనేయ ప్రసాద్ అనే వ్యక్తి బంగారు నగల తయారీ దుకాణంలో

– తరువాయి 2లో..

# వైసీపీ కోటి సంతకాలకు పెద్ద ఎత్తున మహిళల స్పందన

**– మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ**



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు అద్భుతమైన స్పందన లభిస్తోందని మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ తెలిపారు. గురువారం సాయంత్రం మండలంలోని వీరిశెట్టిగూడెం గ్రామంలో జరిగిన కోటి సంతకాల సేకరణకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు మండలంలో ప్రతి పంచాయతీలోనూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని ఈ కార్యక్రమానికి మహిళలతో పాటు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు.యేడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోందని.. వైసీపీకి ప్రతి గ్రామంలోనూ మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారని రాయంకుల తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటి వరకు సూపర్ సిక్స్ పథకాలు కూడా సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలు అందరూ పోరాడి ప్రతి పంచాయతీలోనూ వైసీపీ జెండా ఎగిరేలా కృషి చేయాలని కార్యకర్తలకు రాయంకుల సూచించారు.

తాను ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరిశెట్టి గూడెం గ్రామ సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్‌రావు, తడికలపూడి సొసైటీ మాజీ చైర్మన్ గుర్రాల రవికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పితాని గణపతి, పార్టీ సీనియర్ నాయకులు పెనుమాల నాగభూషణం,మద్ద రాజారావు, సరిపల్లి రాజు, ఉప్పే పెంటయ్య, దాసి గాంధీ, పెనుమాల రమణ, దాసి బాలు, పెనుమాల జాన్ రాజు, దాసి ఏసురత్నం, గుర్రాల జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

మొదటిపేజి తరువాయి

పనిచేస్తాడు. ఆయన ఈ నెల 17న మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో నరసాపురం వెళ్లే బస్సులో బంగారు నగలు 135 గ్రాములు తీసుకుని ఎక్కుతుండగా, బస్టాండ్‌లో తెలియని వ్యక్తులు నగలను చోరీచేశారు.బంగారం దొంగిలించ బడిందని ఫిర్యాదు రావడంతో, భీమవరం వన్‌టౌన్ పోలీసులు వెంటనే సీసీకెమెరా ఫుటేజ్‌ను పరిశీలించారు. అందులో ఒక అనుమానితుడిని గుర్తించి, ఆయన కదలికలను మరింత పరిశీలించారు. టెక్నికల్ టీం సాయంతో ఆయన తోడుదొంగను కూడా గుర్తించారు. ఈనెల 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం భీమవరం రైల్వే జంక్షన్ వద్ద నిందితులు బంకురు కుమార్ 38,మలుగుమాటి సుభాష్ 31 అనే ఇద్దరిని అరెస్ట్ చేసి,వారి వద్ద ఉన్న బంగారం స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసును తక్కువ సమయంలో ఛేదించినందుకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, భీమవరం సీఐ నాగరాజు, ఎస్ ఐ మోహన్ వంశీ, క్రైమ్ టీం సభ్యులు యెహొసువా, రామకృష్ణ, శ్రీనును ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు - బహుమతుల పంపిణీ



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ ఇబ్రహీం, కార్యదర్శి కొండూరు రామకృష్ణ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు టీవీఎస్ రాజు, డాక్టర్ రామకృష్ణ, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, తపస్య స్కూల్ అనిల్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. అనంతరం బుర్రకథ కళాకారులు వీరమళ్ళ సత్యన్నారాయణ, చిలుకూరి సుబ్బయ్యాచారి, టీవీఎస్ రాజును అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో గ్రంథ పాలకులు అరుణ్ కుమార్, సభ్యులు బొల్లు వెంకటేశ్వరరావు, కొండూరు నరేంద్ర, ప్రసాద్, టీచర్ సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీల పరిశుభ్రతపై ఒక రోజు శిక్షణ



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డీపీఆర్సీ,జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు పంచాయతీలు – పరిశుభ్రత అంశంపై కోట ఎంపీడీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఒక రోజు శిక్షణ నిర్వహించారు. మండలంలోని 15 పంచాయతీల్లో పంచాయతీ నుంచి ఇద్దరు డ్వాక్రా గ్రూప్ వీవోలు, ఇద్దరు ఎస్‌హెచ్‌జీ సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో బి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.సరళకుమారి, పరిపాలనాధికారి యస్.యన్.బి సత్యవేణి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మేఘాల దేవికి అబ్దుల్ కలాం సేవ రత్న అవారు

**– అందజేసిన జానపద కళాకారుల సంఘం**
**రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ బాబు**



**కొయ్యలగూడెం మేజర్ న్యూస్** ఏజెన్సీ ముఖద్వారమైన కొయ్యలగూడెం పట్టణానికి చెందిన మెట్ట ప్రాంతలో సేవ మూర్తి అని పేరుతో పిలవబడే టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవికి డాక్టర్ శ్రీ అబ్దుల్ కలాం సేవారత్న అవార్డును కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్ఆర్ కృష్ణ బాబు గురువారం మేఘాల దేవి నివాస వద్ద ఆమెకు శాలువా కప్పి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో అనేకమందికి సేవా కార్యక్రమాలు చేసిన మేఘలాదేవికి శ్రీ నటరాజ కులుకు చెక్కభజన కడప వార్తా కమిటీ, ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం అమరావతి వారు ఈ అవార్డును ఆమెకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.వివిధ రంగాలలో సేవలందించిన వారిలో,పదిమందిలో ఒకరైన మేఘాదేవికి ఈ అవకాశం దక్కిందని ఆయన తెలిపారు. మేఘలాదేవికి అబ్దుల్ కలాం అవార్డు రావడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ వైద్యసేవలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, చిన్న ఫిర్యాదు వచ్చినా చర్యలు

మొదటిపేజి తరువాయి

అయితే భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలనిఅన్నారు.ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులలో డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవలపై ఎక్కడ ఒక చిన్న పిర్యాదు రాకుండా ఉన్నతమైన సేవలందించాలని అన్నారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి రెండు ప్రైవేటు హాస్పిటల్‌పై మొదటి తప్పుగాభావించి పెనాల్టీ విధించడం జరిగిందని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా చూడాలని ఆదేశించామని తెలిపారు. గుర్తింపు పొందిన ప్రతి హాస్పటల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు నగదు రహిత సేవలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఫ్లెక్సీ బోర్డులు పెట్టాలని,వచ్చిన పేషెంటుకు స్నేహభావంతో అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించాలని అన్నారు. హాస్పిటల్ కి వచ్చిన పేషెంటును చిరునవ్వుతో పలకరిస్తే సగం రోగం తగ్గుతుందని, వైద్యాన్ని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో చూడాలన్నారు. వైద్య సేవలు, చికిత్సలు నిరాకరణ, డబ్బులు వసూలు, తదితర సమస్యలు ఉన్నాయాఅనిపేషెంట్లను విచారించడం జరుగుతుం దని అన్నారు.వారి నుండి సంతృప్తిగా సమాధానం ఉంటే అభినందిస్తా మని, లోటుపాట్లు ఉన్నాయని చెబితే విచారణ చేసి ఆయా హాస్పిటల్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రులలో సిసి కెమెరాలను నిర్వహించాలని, ఏదైనా అంతరాయం ఏర్పడితే సకాలంలో సరిచెయ్యాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ యస్ డా.బి. పాల్ సతీష్ కుమార్, ఎన్టీఆర్ వైద్యశ్రీ కో.ఆర్డినేటరు డా.ఐ.రాజీవ్, ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంటు డా.యం.యస్.రాజు, ప్రభుత్వ, ప్రవేటు హాస్పిటల్స్ వైద్యాధికారులు, ప్రతినిధులు, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్లు రాజ, భారతి,శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు ఉక్కు వెన్నెముక

మొదటిపేజి తరువాయి

ఉత్పత్తిదారు గాను, రెండవ అతిపెద్ద ఉక్కు వినియోగదారుగా అవతరించి గణనీయమైన మైలురాయిని చేరుకుందని తెలిపారు. గత మూడేళ్లుగా దేశంలో పెద్ద ఎత్తున జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా ఉక్కుకు డిమాండ్ రెండు అంకెల రేటుతో పెరుగుతోందని శ్రీనివాస వర్మ వివరించారు.

ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి చొరవతో ఉక్కు పిఎస్ఇల సామర్థ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన ఉక్కు విధానాలను ప్రోత్సహించడంపై మంత్రిత్వ శాఖ దృష్టి పెట్టిందని ఆయన ప్రశంసించారు. ఉక్కు మంత్రిత్వ శాఖ స్పెషాలిటీ స్టీల్ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. ఈ సమావేశంలో ఒడిశా ప్రభుత్వ అడిషనల్ చీఫ్ సెక్రటరీ ఇండస్ట్రీస్, హేమంత్ శర్మ,ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, ఉక్కు మంత్రిత్వ శాఖ అధికారులు, ఉక్కు సిపిఎస్ఇల సిఎండిలు, ఉక్కు, మైనింగ్ పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

## లక్ష్యాల మేరకు బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాలు అందజేయాలి

మొదటిపేజి తరువాయి

.ఈ సందర్భంగా 2024 – 25 మెప్మా “అవని” వార్షిక సంచిక ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,పులపర్తి రామాంజనేయులు ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ వి.సత్యనారాయణ, నాబార్డ్ డిడి నిష్యంత్ చంద్ర, ఆర్బిఐ ప్రతినిధి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి ఎ.అప్పారావు, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ జవ్వార్ హుస్సేన్, మెప్మా అధికారి హెప్సిబా,వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్, జూనియర్ ఆఫీసర్స్, కోఆర్డినేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరుపై ఆంక్షలు ఎత్తివేయాలి

– రబీలో వరి సాగుకు అనుమతినివ్వాలి : సిపిఎం డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కొల్లేరుపై ఆంక్షలు ఎత్తివేయాలని, కొల్లేరు రైతులపై అటవీ శాఖ అధికారుల వేధింపులు నిలిపివేయాలని,రబీలో వరి సాగుకు అనుమతి నివ్వాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉంగుటూరు నియోజకవర్గం లోని కొల్లేరును ఆనుకొని ఉన్న అడవికొలను, పెదనింద్రకొలను, తోకపల్లి, బైనేపల్లి తో పాటు పలు గ్రామాల్లో చేపల చెరువుల వంటివి తవ్వకాలు చేయకుండా మూడు వేల ఎకరాలకు పైగా వందల ఏళ్ల నుండి వరి సాగు మాత్రమే చూస్తున్నారని తెలిపారు. కొల్లేరు పల్లపు ప్రాంతం కావడంతో ఖరీఫ్ లో సాగు సాధ్యం కాదని, అందుకే కొల్లేరు ఆనుకొని ఉన్న ఆన్ సర్వే భూముల్లో రవి పంట మాత్రమే పండుతుందని అన్నారు. ఇప్పుడు అటవీశాఖ అధికారులు ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రబీ సాగు చేస్తున్న భూముల్లోకి వెళ్ళ వద్దంటూ ఆంక్షలు విధించడం అన్యాయం అన్నారు. కొల్లేరు రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి పరిస్థితికి పొంతన లేకుండా ఉన్నదని విమర్శించారు. కొల్లేరులో సాంప్రదాయ బద్ధంగా వ్యవసాయం చేసుకోవచ్చని కోర్టులు చెబుతున్నా అటవీ శాఖ అధికారులు ఆంక్షలు విధించడం దారుణం అన్నారు. కొల్లేరును మూడవ కాంటూరు కుదిస్తామని అసెంబ్లీలో రెండు సార్లు తీర్మానం చేసినా, ఎన్నికల సమయంలో మోడీ హామీ ఇచ్చినా కేంద్ర సాధికారిక కమిటీకి ఎంఎల్ఏతో సహా కొల్లేరు పెద్దలు,ప్రజలు వినతి పత్రాలు అందించినా సమస్యను పరిష్కరించడం లేదని దుయ్యబట్టారు.

## క్లీన్ అండ్ గ్రీన్ అవగాహన కార్యక్రమాలతో చైతన్య వంతులు కవాలి



**భీమడోలు ,మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాల విలేజ్ ఆర్గనైజేషన్ సహాయకులు, డ్వాక్రా సభ్యులు ప్రస్తుతం నిర్వహిస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ అవగాహన కార్యక్రమాలు ద్వారా పూర్తిస్థాయిలో చైతన్యవంతులై గ్రామస్థాయిలో కార్యక్రమాలు విజయవంతం కావడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. థీమ్ అయిదులో భాగంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ అవగాహన కార్యక్రమాలు గురువారం రెండవ రోజుకు చేరాయి.రెండవ రోజు కార్యక్రమాన్ని స్వయం సహాయక సంఘ సభ్యులకు,గ్రామ ఆర్గనైజేషన్ సహాయకులకు ప్రత్యేకించారు. కార్యక్రమాన్ని మండల పరిషత్ పరిపాలన అధికారి శర్మ ప్రారంభించారు.కోర్సు డైరెక్టర్‌గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వ్యవహరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యక్రమం డివిజనల్ రిసోర్స్ పర్సన్ సూర్య,శిక్షణా తరగతులతో రిసోర్స్ పర్సనల్‌గా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు ముత్తయ్య,రత్నాకర్ రావు,వెంకట్రావు కార్యక్రమంలో పాల్గొన్న వారికి తడి పొడి చెత్త వేరు చేయటం, గ్రామస్తులను చైతన్యపరచటం,గ్రీన్ అంబాసిడర్లకు సహకరించటం తరహా కార్యక్రమాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తనూజ పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**భీమడోలు,మేజర్ న్యూస్:** మండలంలోని పూళ్ళ,భీమడోలు శాఖ గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని గ్రంథ పాలకులు అమర్నాథ్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ రెండు చోట్ల గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్లు తోట పెదబాబు,టి.వి.ఉమామహేశ్వరరావు,సామాజిక కార్యకర్త మండే సుధాకర్ ఆధ్వర్యంలో సభ్యులు వారోత్సవాలు విజయవంతం కావటానికి తమ వంతు సహకారాలను అందజేశారు. పూళ్ళ శాఖా గ్రంథాలయంలో ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖులు హరీష్ స్థానిక గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. గత వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి సర్టిఫికెట్ల ప్రధానం,ప్రోత్సాహక బహుమతులను అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు, గ్రామ సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అందజేశారు.

## వసుధ ఫౌండేషన్ చే అనారోగ్య బాధితురాలికి రూ.10వేలు సాయం



**పోడూరు,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జున్నూరు వసుధ ఫౌండేషన్ ద్వారా రూ 10వేల ఆర్థిక సాయంను పాలకొల్లు మండలం అరట్లకట్ట గ్రామానికి చెందిన ఆకుమర్తి అరుణకుమారి దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతోంది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు అరుణకుమారి కి వైద్య ఖర్చులకోసం ఫౌండేషన్ ద్వారా రూ.10వేల ఆర్థిక సాయం మంజూరు చేశారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు గురువారం వసుధ ఫౌండేషన్ పంపించిన రూ 10వేల ఆర్థిక సాయంను అరుణకుమారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అరుణకుమారి, ఆమె భర్త వెంకట్రావు, కుటుంబ సభ్యులు, అరట్లకట్ట గ్రామస్తులు, చింతపర్రు గ్రామ నాయకులు కే వెంకటేశ్వరరావు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరాటం జలాశయంలో మృతదేహం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం కొంగువారి గూడెం ఎర్రకాలువ జలాశయంలో రెండవ గేటు వద్ద గుర్తుతెలియని మృతదేహం గురువారం కనబడింది.

సమాచారం అందుకున్న వెంటనే లక్కవరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పాత్రికేయుడు ఉదయ భాస్కర్ వితరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రెస్ క్లబ్ అదనపు భవన నిర్మాణానికి తన వంతు చేయూతగా పాత్రికేయుడు గుమ్మలూరి ఉదయ భాస్కర్ 15 వేల రూపాయలు విరాళంగా అందజేశారు, ఉదయ భాస్కర్ ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ అభినందించారు,ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్ పాల్గొన్నారు,

## ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు -బహుమతి ప్రదానం



**ద్వారాకతిరుమల,మేజర్ న్యూస్:** శాఖా గ్రంధాలయం నందు గురువారం మధ్యాహ్నం 2గంటలకు వారోత్సవాల ముగింపు కార్యక్రమం,బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస కాలేజ్ ప్రిన్సిపాల్ దుర్గాదేవి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ వాణి,సంస్కృత ఉన్నత పాఠశాల హెచ్.యం. శేషు, సెయిట్ జేవియర్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీవా,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, పాల్గొన్నారు. శాఖా గ్రంధాలయలో జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన స్కూల్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు ముఖ్య అతిథుల చే అందచేశారు. రామాయణం కేషవాచారి బహుమతులను స్పాన్సర్ చేశారు.అనంతరం కేషవాచారి చే ముఖ్య అతిధులుకు ఆత్మీయ జ్ఞాపికలు అంద చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్కృత ఉన్నత పాఠశాల టీచర్ సుధాకర్,సెయింట్ జేవియర్ స్కూల్ టీచర్స్ యేసు రత్నం,నాగరాజు,గురుకుల పాఠశాల టీచర్ రాధ, న్యూ కీర్తి స్కూల్ టీచర్ రవీంద్ర, గ్రంధాలయ అధికారి యన్.సి.హెచ్.రామకృష్ణ పాఠకులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో నాసా కిట్లు అందించిన ఏసీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ మరియా




**తణుకు, మేజర్ న్యూస్ :** తణుకు శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్లో పాల్గొంటున్న విద్యార్థిని విద్యార్థులకు నాసా కిట్లను గుంటూరుకు చెందిన ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మరియా శామ్యూల్,రసాయన శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ జాన్ కెనడి. ఈ కార్యక్రమంలో కెనడీ మాట్లాడుతూ నాసా ఏ విధంగా పనిచేస్తుంది, అది దేశానికి ప్రపంచానికి ఎలా ఉపయోగపడుతుంది అనేటువంటి విషయాలను తెలియజేశారు.

1958లో వాషింగ్టన్ డిసి లో ప్రారంభమైన ఈ కాంటెస్ట్ విశ్వంలో జరుగుతున్న అద్భుతాల మీద ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.

వైస్ ప్రెసిడెంట్ మరియా సామ్యూల్ మాట్లాడుతూ చిన్న వయసు నుండి సాంకేతికతను అందిపుచ్చు కోవాలని తద్వారా భవిష్యత్తు ఉన్నత స్థితిలో ఉంటుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు నాసాకెట్లను అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు నాగ రజిని, డీన్ శ్రీనివాసరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ మణికంఠ, నాసా ఇంచార్జ్ భూషణ్ అతిథులను సత్కరించారు. ఏజీఎం పార్థసారథి, రీజనల్ ఇన్చార్జి ఉదయభాస్కర్, కోఆర్డినేటర్ రామారావు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు వారు చేస్తున్న ప్రయోగాలపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు.

# బైక్ దొంగలను అరెస్టు చేసిన పోలీసులు



– సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు

**మండవల్లి /కైకలూరు,మేజర్ న్యూస్ :** ముగ్గురు బైక్ దొంగలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కైకలూరు రూరల్ సీఐ రవికుమార్ తెలిపారు. మండవల్లి పోలీస్ స్టేషన్లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలం లోని కొవ్వాడలంక డొంక రోడ్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా ఉండటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా 5 ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నారు.లోకుమూడి కార్ మెకానిక్ షెడ్డులో ఒక బైక్,మణుగులూరు గ్రామంలో ఒక్క బైక్ దొంగతనం సంఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపత్యామన్నారు. బొల్లపల్లి మండలం పలనాడు జిల్లా గంగుపల్లి తండా కు చెందిన రామావత్ దుర్గాప్రసాద్ నాయక్ ,సీతారాంపురం తండాకు చెందిన బనావత్ తులసి బాబు నాయక్ తో పాటు గంగుపల్లి తండాకి చెందిన మరో మైనర్ బైకుల దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. దుర్గా ప్రసాద్ నాయక్ తులసి బాబు నాయకులపై భట్టిప్రోలు,కారంపూడి,అద్దంకి,టంగుటూరు పోలీస్ స్టేషన్లో ఏడు కేసులు నమోదయాయని తెలిపారు. మండవల్లి మండలంలో సెప్టెంబర్ 1న మణుగూరులో మూడు బైకులను చావలిపాడులో మరొక బైక్ను అపహరించుకుని పోయారని తెలిపారు.బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న ఎస్సై మండవల్లి నుండి విజయవాడ వరకు ఉన్న సిసి ఫుటేజ్ లను పరిశీలించడం జరిగిందని అన్నారు గురువారం కొవ్వాడలంక గ్రామ పరిధిలోని ఒక డొంక వద్ద నిర్వహించినఆపరేషన్ లో ఒక మోటార్ సైకిల్తో పాటు ముగ్గురు అనుమానితులను అదుపులకు తీసుకుని పూర్తిస్థాయిలో విచారించి మణుగులూరు,చావలపాడులో దొంగతనానికి పాల్పడినవారు వీరే అని నిర్ధారించి మణుగూరులో మూడు వాహనాలు లోకముడిలో మరొక వాహనంతో పాటు ఏలూరు చెందిన మరొక వాహనంతో ఐదు వాహనాలను రికవరీ చేయడం జరిగిందని అన్నారు.కేసు నమోదు చేసి న్యాయస్థానం తరలిస్తామని ఆయన తెలిపారు బైక్ దొంగలను చాకచక్యంగా పట్టుకునేందుకు సహకరించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడంతోపాటు వారికి అవార్డులను ప్రకటించడం కూడా జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రామచంద్రరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధికి రూ 50వేలు విరాళం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** అభివృద్ధి పనులుకు ప్రజల భాగస్వామ్యం స్ఫూర్తి దాయకమని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కడకట్లలో నిర్మాణం దశలో ఉన్న మున్సిపల్ స్విమ్మింగ్ ఫుల్ కు వెంకట నరసింహ డవలపర్స్ భూపతిరాజు శివాజి తరుపున లోటాస్ ఎన్ క్లేవ్ ప్రతినిధి లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అభివృద్ధి కమిటీ వారికి 50వేల రూపాయలు చెక్కును అందించారు. లయన్ గట్టిం మాణిక్యాలరావు, లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు లు మాట్లాడుతూ ప్రజలు స్వచ్చంద సంస్థలు ప్రతినిధులు పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అభివృద్ధి కమిటీ సభ్యులు నత్తి శివ, అనిల్, లయన్ కాళ్ళగోపికృష్ణ, చెన్నారెడ్డి సతీష్, పేరిచర్ల వీరభద్రరాజు, జనసేన నాయకులు పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వర రావు, చేపల రమేష్ యాండ్రపాటి రాజు, బొడ్డు సాయి బాబా, మేనా నానాజీ, పుల్లా బాబీ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

– స్పందించిన ఎమ్మెల్యే



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం రాచర్ల గ్రామంలో రహదారిపై మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న సుబ్బారావునిలారీఢీకొట్టడంతోతీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ విషయం ఎమ్మెల్యే బొలిశెట్టికి తెలియడంతో రాచర్ల గ్రామానికి చెందిన కూటమి నేతలను తక్షణమే ప్రమాదం బారిన పడిన సుబ్బారావుని ఆసుపత్రికి తరలించాలని సూచించారు. కూటమి నేతలు వెంటనే ఆతనికి ప్రథమ చికిత్స అందించి గాయాలపాలైన సుబ్బారావును మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన వైయస్సార్సీపి నేతలు

– కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేస్తే సహించేదే లేదు

– డిఎన్ఆర్



**కైకలూరు,మేజర్ న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టిన వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు ( రాము) కైకలూరు టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నిన్న జరిగిన కాపు వన సమారాధన పురస్కరించుకొని పెట్టిన పోస్ట్ పై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఇంచార్జ్ సిఐ రవికుమార్ తెలిపారు.

జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు దూలం నాగేశ్వర రావు గురువారం సింగంశెట్టి రాంబాబుపై అక్రమ ఎఫ్ఐఆర్ ను ఖండిస్తూ, కార్యకర్తలు, నాయకులతో కలిసి కైకలూరు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేశారు. వైసిపి కార్యకర్తలు నాయకులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని, పోలీసులు లోపలికి అనుమతించకపోవడంతో స్టేషన్ ముందు బైఠాయించారు.

డిఎన్ఆర్ మాట్లాడుతూ సింగంశెట్టి రాము పై అభియోగించబడిన ఎఫ్ఐఆర్కు సరైన కారణం లేదు అని,కార్యకర్తల మీద అబద్ధపు కేసులు పెడితే సహించేది లేదన్నారు.

కూటమి ప్రభుత్వంలోని కొందరు వ్యక్తులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని,వీటిని సహించేది లేదు అని, ఈ అక్రమ ఎఫ్ఐఆర్ పై పూర్తి వివరణ ఇవ్వవలసిందిగా స్థానిక పోలీస్ వారిని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులు ఎదుర్కొంటూ, అబద్ధపు కేసులు,అక్రమ అరెస్టులు లోనైనా ప్రతీ కార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : సిడిపిఓ ఎం.ఉమ



**పాలకొల్లు,మేజర్న్యూస్ :** అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా లంకలకోడేరు జిల్లాపరిషత్ హైస్కూల్లో ఐసిడిస్ ప్రాజెక్టు పాలకొల్లు సిడిపిఓ ఎం.ఉమ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సి.డి.పి.ఓ మాట్లాడుతూ జీవించే హక్కు.రక్షణ హక్కు.అభివృద్ధి హక్కు.భాగస్వామ్య హక్కు. బాల్య వివాహాల చట్టం. పిల్లల హక్కులు,పిల్లల కోసం రూపొందించిన చట్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో లంకలకోడేరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం, కె.రాజశేఖర్. జనార్ధన్, హై స్కూల్ సిబ్బంది. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుధ. మంగ. సత్యవేణి. మమత. పిహెచ్ఎన్పి ఎలిజిబెత్. హెల్త్ సూపర్వైజర్ ఎస్. కె.అమలేశ్వర రావు మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు. పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలి



**పాలకోడేరు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వెళ్ళి చదవటం అలవాటు చేసుకోవాలని పాలకోడేరు సొసైటీ బ్యాంకు అధ్యక్షులు కొత్త పల్లి నాగరాజుఅన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో బాగంగా గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పర్యావరణంలో బాగంగా ప్లాస్టిక్ నిషేధం పై డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే రఘు రామ కృష్ణంరాజు గారు ప్లాస్టిక్ నిషేధంపై యుద్ధమే చేస్తున్నారని అన్నారు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంట్లో ప్లాస్టిక్ కవర్లను వాడరాదని సూచనలు ఇచ్చారు. గ్రంథాలయ వారోత్సవాలో విద్యార్ధిని విద్యార్థులకు వ్యాసరచన ,వ్యక్తిత్వం,చిత్రలేఖనం వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన 150 మంది విద్యార్ధిని విద్యార్థులకు ఆయన బహుమతిని అందచేశారు. నల్లా విజయలక్ష్మి చారి ట్రబుల్ ట్రస్ట్ ఉండి నల్లా సత్యకృష్ణ కిరణ్ ప్రసాద్ తన తల్లి విజయలక్ష్మి పేరున పోటీలో పాల్గొన్న విద్యార్ధిని విద్యార్థులకు ఈ బహుమతులను అందచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చిన్నతనం నుండి గ్రంథాలయానికి వెళ్ళి పుస్తకాలు చదవటం ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకుని తన తల్లి పేరున ట్రస్ట్ పెట్టి ఎంతోమంది పేద విద్యార్థులకు సంవత్సరానికి రూ. 50,వేలు అందచేస్తునట్లు తెలిపారు.అనంతరం నల్లా ఫౌండేషన్ అధినేత సత్యకృష్ణా ప్రసాదుకు కొత్తపల్లి నాగరాజుచే శాలువ కప్పి సన్మానించారు.ఈ ముగింపు కార్యక్రమంలో ఎమ్ పిడిఓ వి.రెడ్డియ్య తెన్నేటి మాస్టారు పాలకోడేరు కార్యదర్శి బంగారు గోపి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పి మహేష్ బాబు గ్రంథాలయ అధికారి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

### మద్యం అమ్మకాలను పూర్తిగా స్కాన్ విధానంలో నిర్వహించాలి



**జంగారెడ్డి గూడెం, మేజర్ న్యూస్ :** తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి సుంకం చెల్లించని మద్యంపై నిఘా ఉంచాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ విభాగం కె.వి నాగ ప్రభు కుమార్ తెలిపారు. జంగారెడ్డి గూడెంలో ఎక్సైజ్ స్టేషన్ను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన నాటు సారా తయారీకి సంబంధించిన సమాచారంను సేకరించాలని సూచించారు. జంగారెడ్డిగూడెం పోలవరం స్టేషన్ ల పరిధిలోని అన్ని మద్యం షాపులలో ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేయించి అమ్మకాలు పూర్తిగా స్కాన్ విధానంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని నాగ ప్రభు కుమార్ అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం,పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్లు,శ్రీనుబాబు, వీరబ్రహ్మం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వశక్తితో ఎదగాలనుకునే వారికి చేయూత : ఎమ్మెల్యే బడేటి చంటి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్వశక్తితో ఎదగాలనుకునే వారికి చేయూతనందించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడుతున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు.వివిధ సేవామార్గాల్లో అవసరార్థులకు సాయమందిస్తున్నామని స్పష్టం చేశారు.

ఏలూరులో తన సొంత నిధులతో పాటూ దాతల సహకారంతో సమకూర్చిన తోపుడు బండ్లు, ట్రైసైకిల్, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన స్ఫూర్తివంతంగా నిర్వహించారు.గురువారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరోసారి నిర్వహించిన సేవాకార్యక్రమంలో ఎంపిక చేసిన అర్హులకు 7 తోపుడు బండ్లు, ఒక కుట్టు మిషన్, ఒక ట్రైసైకిల్‌ను ఎమ్మెల్యే బడేటి చంటి పంపిణీ చేశారు.ఈ క్రమంలో పలువురు లబ్దిదారులు ఆయన చేస్తున్న సాయానికి సంతోషంతో కంటతడి పెట్టిన ఉద్వేగభరిత దృశ్యాలు అక్కడ కనిపించాయి.వారికి వెన్నుతట్టి ప్రోత్సహించిన ఎమ్మెల్యే చంటి తమ కాళ్ళమీద తాము నిలబడాలనుకునే వారికి తాను ఎప్పుడూ సాయం చేసే విషయంలో ముందుంటానని స్పష్టం చేశారు.స్వయం ఉపాధితో తమ కుటుంబాలను తీర్చిదిద్దాలనుకునే వారికి అన్ని విధాలా అండగా ఉంటానని పునరుద్ఘాటించారు. వివిధ సంఘాల నాయకులు ఎమ్మెల్యే చంటికి ఆహ్వాన పత్రికలను అందించారు. కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, నాయకులు బెల్లపుకొండ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న విత్తన పంట బకాయిలు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మొక్కజొన్న విత్తన పంట బకాయిలు సీడ్ ఆర్గనైజర్ వెంటనే చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటూ మొక్కజొన్న విత్తన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఉదయం మండలం లోని పంగిడిగూడెం శివారు హనుమాన్ గూడెంలో మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ చిలక అప్పారావు ఇంటి ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం - ఆంధ్రప్రదేశ్ విత్తన రైతుల సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులు 2వ రోజు రిలే దీక్షలు నిర్వహించారు. మా విత్తన సొమ్ములు మాకు వెంటనే ఇవ్వాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ నుండి రైతులకు ఇవ్వాల్సిన మొక్కజొన్న విత్తన పంట బకాయిలు 18 లక్షల 65 వేల రూపాయలు వెంటనే రైతులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసి గత మూడు నెలలుగా బాధిత రైతులు తిరుగుతున్నా బకాయిలు ఇప్పించి న్యాయం చేయకపోవడం దారుణమని విమర్శించారు. ఏమీ చేయలేమని అధికారులు,పోలీసులు చేతులెత్తేయడం తగదన్నారు. మొక్కజొన్న విత్తన రైతుల మోసగించిన సీడ్ ఆర్గనైజర్ నుండి మోసపోయిన రైతులకు సొమ్ములు ఇప్పించేలా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, మండల కార్యదర్శి గుర్రం రాంబాబు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదన్నారు. ఈ రిలే దీక్షల్లో బాధిత రైతులు వీరవల్లి శివ నాగరాజు, వీరవల్లి మోహనరావు, వీరవల్లి నాగ వెంకట్రావు, వీరవల్లి నాగరాజు, వీరవల్లి నాగేంద్రం, గుర్రం పాపారావు, కంచిపెట్టి రాజు, చిలక సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏషియా ఓపెన్ మెమొరీ ఛాంపియన్ షిప్‌లో తండ్రి కూతురు జోడికి కాంస్య పతాకాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో ఈనెల 15,16వ తేదీలలో నిర్వహించిన ఏషియా ఓపెన్ మెమొరీ ఛాంపియన్ షిప్‌లో జంగారెడ్డిగూడెం ప్రతిభ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ సుభాష్ ప్రతిభ సరోజ కాంస్య పతాకాలు సాధించారు. ఈ పోటీలను ఇండియన్ మెమొరీ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఏషియా మెమొరీ స్పోర్ట్స్ అలయన్స్ సంయుక్తంగా నిర్వహించారు.భారత్‌తో పాటు ఫిలిప్పియన్స్, మలేషియా, సింగపూర్,ఇండోనేషియా, ఆస్ట్రేలియా,యూఎస్ఏ దేశాలు పాల్గొన్నాయి.కిడ్స్ కేటగిరిలో ప్రతిభా సరోజ,అడల్స్ కేటగిరీలో సుభాష్ ఇద్దరు బైనరీ నెంబర్స్, రాండమ్, వర్డ్స్,స్పోకెన్ నెంబర్స్, రాండమ్ నెంబర్స్ 5 విభాగాలలో కాంస్య పతకాలు గెలుచుకున్నారు.ఈ అంతర్జాతీయ పోటీలలో టీమ్ ఇండియా తరఫున ప్రాతినిధ్యం వహించడం వీరికి గర్వకారణం. తండ్రి కూతురు ద్వయానికి ఇది విశేషమైన ఘనత. విద్యాసంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఇద్దరు విజేతలకు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే ముంబైలో ఈనెల 7,9 తేదీలలో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మెమొరీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ మెమొరీ ఛాంపియన్ షిప్ 2025 లో కూడా ఇద్దరు టీమ్ ఇండియా తరపున పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఫ్రాన్స్,ఉజ్బెకిస్తాన్, ఆస్ట్రేలియా, జర్మనీ,ఆఫ్రికా,ఫిలిప్పియన్స్ మొదలగు దేశాలు పాల్గొన్న ఈ ఛాంపియన్ షిప్ లో ప్రతిభ సరోజ కిడ్స్ కేటగిరి ఆరు విభాగాలలో టాప్ 10 ర్యాంకులు సాధించింది. స్పీడ్ నెంబర్స్ లో 4వ స్థానం, వర్డ్స్,స్పోకెన్ నెంబర్స్ లో ఐదో స్థానం, స్పీడ్ కార్డ్స్ లో 6వ స్థానం సాధించడం విశేషం. సుభాష్ అడల్స్ కేటగిరీలో 15 నిమిషాలు వర్డ్స్,స్పీడ్ కార్డ్స్ రెండు విభాగాల్లో 10వ స్థానం సాధించారు.అనేక మెమొరీ ఛాంపియన్ షిప్ లలో విశేష ప్రతిభ కనబరుస్తూ అనేక పతకాలు సాధించి మెమొరీ స్పోర్ట్స్‌లో వారు చూపిస్తున్న కృషి, క్రమశిక్షణను గురువారం పలువురు ప్రముఖులు అభినందించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు : హిజ్రాలకు కౌన్సిలింగ్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని సిఐ ఎంవి సుభాష్ హెచ్చరించారు.గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సిఐ సుభాష్ ఎస్ఐ ప్రసాద్ హిజ్రాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో పలుచోట్ల భిక్షాటన చేస్తున్న హిజ్రాలను పిలిచి అవగాహన చేపట్టారు. ఇటీవల హైదరాబాద్‌లో ఒక వ్యక్తిపై హిజ్రాలు దాడి చేసిన ఘటనపై రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయా ప్రాంతాల్లో హిజ్రాలకు అవగాహన చేపడుతున్నారు. శుభ కార్యాలకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేయవద్దని తెలిపారు. దవఖానాలు ఇతరచోట్ల అల్లర్లు సృష్టిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని సిఐ,ఎస్ఐ హెచ్చరికలు జారీ చేశారు. భిక్షాటన వదిలి వ్యాపారం,ఉద్యోగాల వైపు అడుగులు వేసి సమాజంలో గౌరవంగా బ్రతకాలని హితబోధన చేశారు.

## వైసిపి నేత తాతాజీకి అభినందనలు తెలిపిన పెయింటర్స్ అసోసియేషన్



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పార్టీ సెక్రటరీగా నియమితులైన ఎడ్ల తాతాజీకి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేసిన పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నీలం రవి గోపి దుర్గాప్రసాద్, కారుకొండ సుబ్బారావు,వాకల పూడి బాబ్జి,చలపాటి నాగేంద్ర ప్రసాద్ ,అందే రాజేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## సౌదీ అరేబియా మృతులకు దువా ప్రార్థనలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మృతి చెందిన ముస్లింలకు సానుభూతిగా జంగారెడ్డిగూడెం బిలాల్ మసీదులో ముస్లిం సోదరులు దువా చదివారు.ఈ కార్యక్రమంలో బిలాల్ మసీదు కమిటీ చైర్మన్ షేక్ యాకూబ్,ముస్లిం పెద్దలు షేర్ షేక్‌బాజీ (టిప్ టాప్),సయ్యద్, బషీరుద్దీన్,ఎండి రఫీ,షేక్ అమరుద్దీన్, అల్లావుద్దీన్ షేక్ బాజీ,ముస్లిం కమిటీ సభ్యులు,ముస్లిం పెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొని దువా చదివారు.

## మున్సిపల్ కార్మికుడు రమేష్ భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బడేటి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్ నందు జెసిబి డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మరణించిన చందక రమేష్ భౌతికకాయాన్ని ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు సందర్శించి,ఆయనకు నివాళు లర్పించివారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లపుకొండ కిషోర్,వివిధ హోదాల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్,ఆటో సీట్ల రిపేర్ షాపుల యజమానులపై పోలీసులకు ఫిర్యాదు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** : మార్టేరు నుండి ఆచంట వెళ్లే రహదారి ప్రారంభం లో స్మశానం వద్ద ఉన్న చెత్త డంపింగ్ యార్డు కు నిప్పు పెట్టి, తగల బెట్టడంలో స్థానిక పంచాయతీ సిబ్బంది ప్రమేయం లేదని సర్పంచ్ మట్టా కుమారీ రాము, కార్యదర్శి కె. సత్యనారాయణ గురువారం ఇక్కడ తెలిపారు. బుధవారం ప్రోక్లైనర్ రప్పంచి,చెత్త డంపింగ్ యార్డు లో చెత్తను తొలగించడం చేసినట్టు వారు పేర్కొన్నారు.స్థానికంగా ఉన్న ట్రాక్టర్, ఆటో సీట్ల తయారీ,సీట్ రిపేర్ షాపుల వారు తమ దగ్గర ప్రోగు పడిన ప్లాస్టిక్ కవర్ల రద్దు ను రాత్రికి రాత్రి తెచ్చి,యార్డు దగ్గర పోసి, నిప్పు పెట్టి ఈ దుశ్చర్యల కు పాల్పడుతున్నారని వారు పెనుమంట్ర పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు.

ఇక్కడ ఉన్న రబ్బర్ షీట్ లతో సీట్స్, టాప్స్ తయారీ షాప్స్ యజమానులకు డంపింగ్ యార్డు వద్ద ప్లాస్టిక్, రబ్బర్ తుక్కు వేసి, తగల బెట్టవద్దని గడచిన అక్టోబర్ నెలలో అందరికి పంచాయతీ నుండి నోటుసులు ఇచ్చినా వారి తీరు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం మీద పెనుమంట్ర పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. కె.స్వామి మాట్లాడుతూ ఆచంట పోలీస్ స్టేషన్ ఇంచార్జి విధులు కోసం మార్టేరు – ఆచంట రోడ్డులో డంపింగ్ యార్డు లో మంటల్ని తాను స్వయంగా చూసానని, పంచాయతీ వారి ఫిర్యాదు మేరకు సంబందిత షాపుల యజమానులు,వర్కర్స్‌కు తగిన కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## పార్టీ కోసం పనిచేయాలి : సిపిఎం నేత మంతెన సీతారాం




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సిపిఎం కార్యకర్తలు తమ సొంత ప్రయోజనం కంటే ప్రజల ప్రయోజనమే మిన్నగా ఎంచుకొని పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వేములదీవి పడమర గ్రామంలో పార్టీ సభ్యుల మండల స్థాయి శిక్షణ తరగతులు జరిగాయి. తరగతులకు ఉద్దేశించి సీతారాం మాట్లాడుతూ ఈ దేశంలో సంపన్న వర్గాలు మతోన్మాదులతో కలసి దేశ సంపదను లూటీ చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య అసమానతలు బాగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు, వృత్తిదారులు ఇతర శ్రామికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారన్నారు. అనగారిన ప్రజల్లో వస్తున్న అసంతృప్తులను,అందోళనలను అణచివేయడానికి పాలకవర్గాలు ప్రజల మధ్య కులం, మత విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు.


డ్రగ్స్, మద్యం,బెట్టింగ్ వల్ల యువత తీవ్రంగా నష్టపోతున్నారని వాటి నిర్మూలనకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. రాబోయే కాలంలో దోపిడీకి, పీడనకు, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**నర్సాపురం, మేజర్ న్యూస్** : కృష్ణవేణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ట్రస్ట్ డైరెక్టర్ కోటి రమేష్ నాయుడు తెలిపారు. పట్టణంలో ఉన్న అభాగ్యులు, యాచకులను గుర్తించి వారికి ఆహార పొట్లాలు అందించినట్లు తెలిపారు. గొంది గ్రామానికి చెందిన మోకా వీర్రాజు భార్గవి దంపతుల కుమారుడు నాగేంద్ర వర్మ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అనురాధ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ లెప్రసీ కాలనీ వాసులకు కృష్ణవేణమ్మ చారిటబుల్ ట్రస్ట్ యువత వర్ధన్, సతీష్,చెరీస్ తదితరుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వివాహాలు ఇతర శుభకార్యాలలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను అందిస్తే వృథా కాకుండా పేదలకు పంచి పెడతామని రమేష్ నాయుడు తెలిపారు.

# గ్రంథాలయాల ద్వారా ఉన్నత శిఖరాలకు : ఆర్డీఓ దాసిరాజు




**నరసాపురం,మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల్లో చదువుకోవటం ద్వారా దేశంలోని ఎంతోమంది యువత కలెక్టర్లు గాను, పోలీస్ అధికారులుగా ఎంపిక అయ్యారని ఆర్డీవో దాసి రాజు అన్నారు.ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలు గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవోరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమ ప్రారంభంలో శాస్త్రవేత్త రంగినేడి సుబ్బారావు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం,సృజనాత్మకత పెంపొందించడానికి దోహదపడతాయి అన్నారు. గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ఆర్డీవో బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ పుష్పా రాజ్యం,మాజీ వుమెన్స్ కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి,13వ వార్డ్ కౌన్సిలర్ తోట అరుణ,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆత్మురిరమ, విజయలక్ష్మి ఐ హాస్పిటల్ డాక్టర్ సాంబ మూర్తి,రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమ్మాజీ,హిందీ పండిట్ భట్టిప్రోలు సత్యనారాయణ, వైఎన్ కాలేజ్ హెచ్ఆర్డీ డైరెక్టర్ చినమిల్లి శ్రీనివాస్, అల్లూరి సాంస్కృతిక కేంద్రం బాపుశ్రీ హెచ్ఎంలు దామోదరం, బాలకుమారి, సాఫ్ట్‌లైన్ సుధీర్,సలాది రామారావు, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, రోటరీ సెక్రటరీ సమత, యూకే వనితా క్లబ్ ఉషా,మనికర్ణిక, స్వర్ణలత, కృష్ణవేణి, సూర్యం బాబు, ప్రవీణ్, జీవన్ తదితరులు మాట్లాడారు.30 సంవత్సరాలుగా గ్రంథాలయాన్ని నిరంతరం వినియోగిస్తూ పాఠనాభివృద్ధికి తోడ్పడుతున్న కె.వి.రామకృష్ణ,పొన్నాడ శ్యామ్ బాబు వీరిద్దరిని ఉత్తమ గ్రంథాలయ పాఠకులుగా సత్కరించారు. మొత్తం 200 మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రంథాలయ పాఠకులు పాల్గొనడంతో ముగింపు సభ సందడి వాతావరణంలో కొనసాగింది. అనంతరం నూతన సభ్యులను చేర్పించినట్లు గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కేజేఎల్ఎస్ కుమారి తెలిపారు.

## పరిశుభ్రత పచ్చదనం కలిగిన గ్రామ పంచాయతీలపై దృష్టి పెట్టాలి



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ముఖ్యంగా థీమ్ 5 పరిశుభ్రత పచ్చదనం కలిగిన గ్రామ పంచాయతీలపై దృష్టి పెట్టాలని ఎమ్‌పిడిఓ వి.రెడ్డియ్య అన్నారు పాలకోడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ మునందు బుధవారం నాడు సర్పంచులు ఉపసర్పంచులు కార్యదర్శులతో శిక్షణ తరగతులు నిర్వహించారు పర్యావరణ స్థిరత్వాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేసే దిశగా చెత్తతో సంపద గ్రామాల పరిశుభ్రత ద్వారా ప్రభుత్వం విజన్ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతోందని అన్నారు.పరిసరాల పరిశుభ్రత పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని లక్ష్మణే శ్వరం లోగల మత్స్యకళాశాలలో, ఆక్వా రైతులకు సదస్సు,"రొయ్యల సాగు – వ్యాధుల యాజమాన్యం అనే అంశాలపై నిర్వహిస్తున్న శిక్షణలో రెండవ రోజు గురువారం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్. వీరభద్రరావు, డాక్టర్ కె. శ్రావణి లు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆక్వా సాగులో నూతన పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అర్జించవచ్చని, వ్యాధుల బారి నుండి సాగును రక్షించే వీలుంటుందని అన్నారు. రైతులను బయోసెక్యూరిటీ చర్యలు అమలులో ఉండే రొయ్యల చెరువులకు, ఆక్వాల్యాబ్‌కు తీసుకెళ్లి, రొయ్యల సాగులో అనుసరించాల్సిన అత్యాధునిక పద్ధతులను ప్రత్యక్షంగా చూపించారు. ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా సి ప్రభంజన్ కుమార్ రెడ్డి, ఉండి శాస్త్రవేత్తడాక్టర్ ఎ.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.చెరువులలో ఎక్కువగా యాంటీ బయోటిక్స్ వాడకూడదని,ఇవి వాడడం వల్ల వ్యాధి నిరోధక శక్తి కోల్పోతుందన్నారు.మంచి బయోటిక్స్ ఎంపిక, వాడకం, మోతాదులు, రొయ్యల్లో ఇమ్యూన్ రెస్పాన్స్ మెరుగుపరచే పద్ధతులును రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎఫ్‌టియు మత్స్యకళాశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన-సర్పంచ్ కైకమ్మ




**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన లభించిందని సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ అన్నారు.58వ గ్రంథాలయ వారోత్సవాలు ముదినేపల్లి గ్రేడ్-3 శాఖ గ్రంథాలయంలో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజులపాటు పాఠశాల విద్యార్థులు , మహిళలు వివిధ కార్యక్రమాల ద్వారా పోటీల్లో పాల్గొనడం , వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల సందేశాలు ఉత్తేజానిచ్చాయన్నారు. క్రమం తప్పకుండా వారోత్సవాల్లో పాల్గొని పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం శ్రీదేవి ,బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,గణిత ఉపాధ్యాయులు కొత్తూరు సుబ్బయ్య,ఉపసర్పంచ్ ఈడే సుధాకర్,బిజెపి మండలపార్టీ అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి ,మీసాల సత్య నారాయణ , మొవ్వ ఫణి , జడ్పీ ఉన్నత పాఠశాల,గౌతమ్ , ఇండోసాక్సన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తకాలు చదవడంతోనే ఉన్నత శిఖరాలు

– జిల్లా న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్



**ఏలూరు, మేజర్ న్యూస్.** ఏలూరు బాలల గ్రంధాలయం నందు గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు, బహుమతి ప్రధానం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె రత్న ప్రసాద్ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ,కమ్ముల ఆదినారాయణ ప్రముఖ యోగ గురువు విచ్చేశారు. సివిల్ జడ్జ కె. రత్న ప్రసాద్ విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రతి ఒక్కరు ఎన్నో పుస్తకాలను చదవడం వలన ఆ స్థాయికి చేరుకున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ గ్రంథాలయాలను కూడా వినియోగించుకోవాలని సూచించారు.ప్రతిజ్ఞ అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిధుల చే సర్టిఫికెట్, మెడల్స్,బహుమతి ప్రధానం జరిగినది. అనంతరం ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చే పాఠకులలో నరసింహారావుని అభివృద్ధి కమిటీ వారు సత్కరించారు.విద్యార్థులకు బిస్కెట్స్ ,చాక్లెట్ అందించారు. ఈనాటి కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వారు వివిధ స్కూల్స్ టీచర్లు,పాఠకులు విద్యార్థులు, తల్లిదండ్రులు విచ్చేశారు.అందరికీ అందుబాటులో గల ఈ గ్రంథాలయలయంలో ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరి గ్రంథాలయంలో గల పుస్తకాలను వినియోగించుకోవాలని గ్రంథాలయ నిర్వాహకురాలు మణిపూరి శోభ తెలియజేశారు.

## గ్రంథాలయాలు - ఆధునిక దేవాలయాలు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు పోటీ పరీక్షలలో అర్హత పొందడానికి భావితరాలకు కూడా గ్రంథాలయాలు సందర్శన పుస్తక పఠన అభిరుచి కలిగేలా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కృషి చేయాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు పిలుపునిచ్చారు. గురువారం జీలుగుమిల్లి శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాల వారోత్సవాలు ముగింపు సభ జరిగింది.ఈ సందర్భంగా వారోత్సవాల్లో వివిధ అంశాలపై జరిగిన పోటీలలో విజేతకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో శాఖ గ్రంథాలయ అధికారి సోది మళ్ల రామలక్ష్మి, కామయ్యపాలెం గ్రంథాలయం వాలంటీర్ మంచినీళ్ల శ్రీనివాసు, జూనియర్ కాలేజీ లెక్చరర్ వి ఆంజనేయులు, ఉపాధ్యాయులు తెల్లం వెంకటేశ్వరరావు , తెల్లం లక్ష్మి, మడకం ఆదిలక్ష్మి, కుమారి. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈపోస్ విధానంతో రైతులకు అమ్మకాలు జరపాలి : ఏడిఏ బుచ్చిబాబు



**కొయ్యలగూడెం మేజర్ న్యూస్** రైతులకు నాణ్యత గల ఎరువులు అందించాలని కేఆర్ పురం సహాయ వ్యవసాయ సంచాలకులు పీజీ బుచ్చిబాబు అన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న పరంపూడి వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క గోడౌన్ ను వ్యవసాయ అధికారి కే.వి.ఎన్. పోసరావుతో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి బాబు మాట్లాడుతూ పొగాకు రైతులకు డీసీఎంఎస్ ద్వారా అందించే ఎరువులను మరియు ఇన్వాయిస్ తనిఖీ నిర్వహించి నాలుగు రకాల ఎరువుల నమూనాలను సేకరించారు. ఎరువులు ఈపాస్ విధానం ద్వారా రైతులకు అందించాలని కోరారు అమ్మకాలలో ఎటువంటి వ్యత్యాసాలు జరిపిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా పై పోలీసులు ఉక్కు పాదం



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** కుక్కునూరు మండలం, వేలేరు గ్రామ శివారులోని పాములేరు ఒడ్డున నాటు సారా తయారీ కేంద్రం పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సారా కాచడానికి ఉపయోగిస్తున్న బట్టీలను ధ్వంసం చేశారు. అలాగే, సారా తయారీకి సిద్ధంగా ఉన్న 1,500 లీటర్ల బెల్లం ఊట ను సారాయి తయారీకి ఉపయోగించే పాత్రలను కూడా పోలీసులు ధ్వంసం చేశారు

నాటు సారాను తయారు చేసే వారి వివరాలను గురించి దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు సంబంధిత వ్యక్తులపై కుకునూరు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేస్తామని కుక్కునూరు ఎస్సై రాజా రెడ్డి తెలియచేశారు.ప్రజల ఆరోగ్యానికి హాని చేసేటటువంటి అక్రమ సారా తయారీని అరికట్టడానికి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని,భవిష్యత్తులో కూడా ఇటువంటి దాడులు కొనసాగుతాయని కుక్కునూరు ఎస్ఐ రాజా రెడ్డి వివరించారు.

నాటు సార అమ్మకాలుగాని తయారీకి సంబంధించినటువంటి సమాచారం పోలీసు వారికి లేదా డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు.

## అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో కార్యక్రమం సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి నాబార్డ్ డిడిఎంటి అనిల్ కాంత్, గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ నవనీత్, డిసిసిబి ఏలూరు డిపిడియమ్ సాయి కిరణ్,పరమేశ్ మండల వ్యవసాయ అధికారి చెన్నకేశవులు, పాల్గొని. వారు రైతులకు ఆయిల్ ఫామ్ పంట గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఏపూరి దాలయ్య, దేవరపల్లి వీరస్వామి చౌదరి, మల్లిపెద్ది వెంకటేశ్వర రావు, తుంపాటి సత్యనారాయణ, అద్దంకి రామచంద్రశేఖర్, మండల పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు చింతమనేని హనుమంతరావు, సొసైటీ కార్యదర్శి కిషోర్, ఏపూరికిషోర్,బోట్ల సాయి, అదిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి నివాసం వద్ద శుక్రవారం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని టిడిపి మండల అధ్యక్షులు సుంకువల్లి సాయి తెలిపారు.రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ అండ్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. స్వీకరించిన దరఖాస్తులను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి అయినట్లు ఆయన తెలిపారు.కావున ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసిన టిడిపి నేత గొర్రెల శ్రీధర్





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** తాడేపల్లిగూడెం జాతీయ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. చివరి దశకు చేరుకున్న సందర్భంలో నేడు విజేతలకు బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ పాల్గొన్నారు. గ్రంథాలయం ఉపయోగాలు ప్రాముఖ్యత తదితర అంశాలు విద్యార్థులకు వివరించారు. పలు పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభం మురళి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బీజు కృష్ణమోహన్, పలువురు కళాకారులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వై ఎన్ కళాశాలలో విజేతలకు బహుమతులు ప్రదానం



**నరసాపురం, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ .వై.ఎన్. కళాశాల గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుచున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గురువారం ముగిసాయి. 18 వ తేదీన 'సాధారణ జ్ఞానం' అనే అంశంపై పోటి పరీక్ష నిర్వహించగా నరసాపురం పట్టణం నుండి భాష్యం, సికిలే, శ్రీ వశిష్ట, సన్ షైన్, టేలర్ హై స్కూల్, కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలల నుండి 10 వ తరగతి విద్యార్థిని ,విద్యార్థులు మొత్తం 52మంది పోటిలో పాల్గొని పరీక్ష వ్రాయగా ఈ పరీక్షలోప్రతిభ సాధించిన విద్యార్థిని,విద్యార్థులు ప్రథమ బహుమతి బి.నిఖిల్ 10 వ తరగతి,(సన్ షైన్ స్కూల్). ద్వితీయ బహుమతి యం.డి నఫీస10 వ తరగతి (టేలర్ హై స్కూల్). తృతీయ బహుమతి జె.సాత్విక్10 వ తరగతి(భాష్యం స్కూల్) కన్సోలేషన్ బహుమతులు పొందారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్.కనకారావు, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల గ్రంథాలయ అధికారి జి.కోటయ్య సమన్వయం చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల పూర్వ విద్యార్థిని కిన్నెర వెంకట్ 'ఏ ట్రిప్ ఆఫ్ లవ్' అనే పుస్తకాన్ని గ్రంథాలయానికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ సలహాదారు డాక్టర్.ఆర్.వి.సుబ్బారావు, గ్రంథాలయ సిబ్బంది సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సాంప్రదాయాలను అపహాస్యం చేసిన వైసీపీ





**– తిరుపతి లడ్డూను సైతం కల్తీ చేసిన ఘనులు : ఎమ్మెల్యే 'ఆరిమిల్లి '**

**– బల్లిపాడు మదనగోపాలస్వామి ట్రస్టు బోర్డుకు అభినందనలు తెలిపిన 'రాధాకృష్ణ'**



**అత్తిలి,మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందూ సంప్రదాయాలను అపహాస్యం చేసేవిధంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేపట్టారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గతంలో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాలకులు సైతం తిరుపతి లడ్డూను పూర్తిగా కల్తీమయం చేశారని విమర్శించారు. అత్తిలి మండలం బల్లిపాడు మదనగోపాల స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తిరుపతి లడ్డూలో రసాయనాలు వినియోగించి కల్తీ నెయ్యి వాడారని నిర్ధారణ అయ్యిందని చెప్పారు. ఇలాంటి దుర్మార్గమైన పాలన అందించిన వైసీపీ నాయకులు, అప్పటి అధికారులుపరకాణిలో డబ్బులు సైతం నొక్కేశారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నాశనం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు.హిందూ దేవాలయాలకు ట్రస్టు బోర్డులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో అన్ని మతాల వారి విశ్వాసాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి చెప్పారు.ఇప్పటికే తణుకు నియోజకవర్గంలో 11 దేవాలయాలకు సంబంధించి పాలకవర్గాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. మదన గోపాలస్వామి ఆలయ ట్రస్టుబోర్డు అధ్యక్షులు గారపాటి వెంకటసుబ్బారావు (బాబ్జి)తోపాటు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభి నందించారు. అంతకుముందు అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి చైర్మన్ గారపాటి వెంకట సుబ్బారావు, ఆకుల వెంకటేశ్వరావు, దాసం ఆదినారాయణ, తిరుపతి రత్నరావు, పెద్దింటి శ్రీనివాసాఆచార్యులు, కొల్లి సంతోషం, పెచ్చేటి సత్యవతి, మీసాల రత్నకుమారి, గుమ్ములూరి రాధ,దేవబత్తుల కనకమ్మ, పెద్దింటి సత్యనారాయణాచార్యులు, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి లింగంపల్లి లోకనాథ్,టీడీపీ, జనసేన నాయకులు అత్తిలి ఏఎమ్‌సి చైర్మన్ దాసం ప్రసాద్,బీజేపీ జిల్లాఅధ్యక్షులు ఐనంపూడి శ్రీదేవి,ఎమ్‌పిపి మక్కా సూర్య నారాయణ, టీడీపీ మండలాధ్యక్షులు పోలిశెట్టి చందు, బల్లిపాడు సొసైటీ అధ్యక్షులు విత్తంశెట్టి వెంకట సత్యనారాయణ (సత్తిబాబు), ముత్యాల నాగేశ్వరావు, గారపాటి అశోక్, గారపాటి ధర్మయ్య, గారపాటి బాబ్జి, ఆచంట వెంకట రమణరావు, గునుపూడి నరేష్, వంటాకుల శ్రీనివాస్,జడ్ పి టీ సి అడ్డాల జానకి, బీజేపీ అధ్యక్షులు నాగబాబు, డి సి చైర్మన్ నల్లూరి నరేష్, టీడీపీ కార్యదర్శి ఆళ్తీ అజయ్, ఎంపీటీసీ ప్రగాఢ నాగేశ్వరావు, ఏఎంసీ డైరెక్టర్ రాచపోతు వెంకట సత్యవతి, గ్రామ టీడీపీ అధ్యక్షులు కృష్ణ అశోక్, అత్తిలి ఏఎంసీ మాజీ చైర్మన్ దాసం బాబ్జి, గారపాటి ధనరాజు, ఆనాల ఆదినారాయణ, కసిరెడ్డి వాసు, తోట గణేష్, బండి సోమేంద్ర, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి : 'దేశం' ఇన్చార్జి రామరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పిలుపునిచ్చారు. గురువారంపట్టణంలోని 1వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, 31వ వార్డు కౌన్సిలర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి





**– ఏఎస్పి ఎన్ .సూర్యచంద్రరావు**

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక సర్ సి.ఆర్. రెడ్డి పి.జి. కళాశాలలో పి.జి.,యు.జి.గ్రంధాలయాల విభాగం,ఐ.క్యూ.ఏ.సి.సంయుక్త ఆధ్వర్యం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నక్క సూర్య చంద్రరావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని నిర్ధేశించుకొని అందుకు అనుగుణంగా కష్టపడి,ఇష్టంతో చదివితేఉన్నత స్థాయిని అందిపుచ్చుకుంటారని అన్నారు.చదివే విధానంలో విషయపరిజ్ఞానంతో పాటు బుద్ధిబలం, ధృఢమైన మనస్తత్వాన్ని కలిగిఉండి మంచి జీవిత విధానాన్ని అలవర్చుకోవచ్చునని అందుకు పుస్తకపఠనం, గ్రంధాలయాలను వినియోగించుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, బుక్ రివ్యూ, క్విజ్ అనే పోటీలలో ప్రధమ, ద్వితియ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు, జిల్లా గ్రంథాలయం, వివిధ కళాశాలలో నిర్వహించిన పోటీలలో పాల్గొని బహుమతులు పొందిన పిజి కళాశాల ఎం.బి.ఏ. విద్యార్థులకు ముఖ్య అతిథి నక్క సూర్య చంద్రరావు బహుమతులను ప్రధానం చేశారు. యు.జి. పిజి కళాశాల కరస్పాండెంట్స్ డా. కె.యస్. విష్ణు మోహన్, కానాల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా. కె.ఏ. రామరాజు, డైరెక్టర్ డా. వి.ఆర్.ఎస్. బాబు యలమర్తి, కార్యక్రమ కో–ఆర్డినేటర్ డా. తేర రాజేష్, డా.వైసౌజన్య అద్యాపకులు యం.ఉపేంద్ర, పాలి సుబ్బారావు, జి.వి.యస్.రవీంద్రబాబు, గ్రంధాలయ సిబ్బంది జి.రోజాకుమారి, కె.కుసుమకుమారి, వి.గీత,యం.జ్యోతి వివిధవిభాగాల అధిపతులు అధ్యాపకులు డా.జి.రాము,డా. ఆర్ శ్రీనివాసరావు,యం.రాజు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం ముఖ్య అతిధిని ఘనంగా సన్మానించారు.

## మత్స్యకారులకు వలలు,పడవలు ఏర్పాటు శుభ పరిణామం

**– రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పెదమైన వాని లంకలో బుధవారంఏర్పాటుచేసిన రామకృష్ణ మఠం వారి సారధ్యంలో జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి ఆధ్వర్యంలో జరిగిన సాంప్రదాయ మత్స్యకారులకువలలు పడవలు. 300 మందికి అందించేందుకు ఏర్పాట్లు చేయటం శుభ పరిణామమని రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి.విడతగా100.మందిని నమోదు చేయటంచేయడం మత్స్యకారుల పట్ల శ్రీ రామకృష్ణ మఠం వారికి జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణికి మత్స్యకారుల పట్ల ఉన్న గౌరవానికి నిలువెత్తు నిదర్శనం అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.మత్స్యకారు సోదరులు వలలు ఫైబర్ బోట్లు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని రామకృష్ణ మఠం వారికి, జిల్లా కలెక్టర్. చదలవాడ నాగరాణి పట్ల కృతజ్ఞభా వంతో ఉండాలని. మత్స్యకా రులకు ఇంత పెద్ద ఎత్తున.సాయం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధికార్పొరేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## విజ్ఞాన గనులు గ్రంథాలయాలు



**ఏలూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** మండలంలోని మానురు గ్రామం శివారు మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం గ్రంథాలయ వారోత్సవం ముగింపు కార్యక్రమం జరిగింది. విజ్ఞాన గనులు గ్రంథాలయాలు అని, పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్ ,ఉపాధ్యాయిని తాలాడ అరుణ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకున్నామని,1911లో ఈ గ్రంథాలయాన్ని స్థాపించారని తెలిపారు. నిత్యం న్యూస్ పేపర్స్, పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకోవాలని అన్నారు.తేర ప్రసాద్ 2వేలతో పుస్తకాలనుకొని పాఠశాలకు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు జానేష్ ,పౌల్,అంగనవాడి టీచర్ కాటం లలిత కుమారి,తేర.ఉష,తేర.సంధ్య,గోటికల.రజిని, తలారి కస్తూరి, కర్రి మరియమ్మ పాల్గొన్నారు.

## వాసవిధామ్‌లో శ్రీ చంద్రమౌళీశ్వరునికి అన్నాభిషేకం



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం ఆఖరి రోజు అమావాస్య సందర్భంగా శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి ప్రత్యేకంగా నిర్వహించిన అన్నాభిషేక మహెూత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అఖిలభారత శ్రీ వాసవి పెనుగొండ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి శాంతిధామ్ క్షేత్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.వాసవి క్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామీజీ వారిచే స్వామివారికి శాస్త్రోక్తంగా అన్నాభిషేకం నిర్వహించబడింది. కార్తీక మాసంలో శివాలయాల్లో జరిగే ఈ విశేష సేవకు ఆలయ ప్రాంతం భక్తులతో కళకళలాడింది. ముందుగా స్వామిజీ పంచామృత అభిషేకం, రుద్రపారాయణం నిర్వహించి అనంతరం అన్నాభిషేకం చేపట్టారు.అన్నాభిషేకం దర్శనం పొందిన భక్తులు కార్తీక మాసం పుణ్యఫలం పొందామంటూ ఆనందం వ్యక్తం చేశారు.